క్లుప్తంగా

గంగాపురంలో పోచమ్మ బోనాలు



జడ్చర్ల టౌన్: గంగాపురంలో మంగళవారం రాత్రి పోచమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం కార్తికమాసం ప్రారంభం కావటంతో మొదటిరోజునే ఉత్సవం నిర్వహించారు. మేళతాళాలు, సంప్రదాయ నృత్యాల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాజాపూర్: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని మండల వ్యవసాయశాఖ అధికారి నరేందర్ పేర్కొన్నారు. తిర్మలాపూర్, రంగారెడ్డిగూడ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏటీఎం చంద్రకళ, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

చిన్నచింతకుంట: కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, అభ్యర్థి జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బండ్రపల్లి, లాల్‌కోట, పల్లమర్రి, పర్ధిపూరం గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అధికారంలోకి రాగానే పథకాలు అమలు చేస్తామన్నారు. మండల అధ్యక్షుడు నరెందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గట్టువైపు వెళ్లొద్దు



సాక్షి నెట్‌వర్క్: కుతంత్రాల కాంగ్రెస్ గట్టు వైపు వెళ్లొద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం దయాపంతులపల్లి, కాకర్లపహడ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీల కార్యకర్తలు ఈసందర్భంగా బీఆర్‌ఎస్‌లో చేరారు. నవాబుపేట్ మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు. రాజాపూర్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ బచ్చిరెడ్డి పాల్గొన్నారు. మొదంపల్లిలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఊర్కొండ మండల కేంద్రంతోపాటు తిమ్మనపల్లి, రేవల్లి గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన కుమారుడు స్వరుణ్‌రెడ్డి రాణిపేట్, కొత్తపల్లి, మల్లాపూర్‌లో ప్రచారం చేశారు.

ఫేస్‌బుక్ కేసులో 10నెలల జైలుశిక్ష

మహబూబ్‌నగర్ క్రైం: ఓ మహిళకు సంబంధించిన అసభ్యకర ఫొటోలను ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసిన వ్యక్తికి జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లా కేంద్రంలోని పాలకొండకు చెందిన ప్రేమ్‌నాథ్ ఓ మహిళకు సంబంధించిన వ్యక్తిగత ఫొటోలను ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో వాదోపవాదాల అనంతరం ప్రేమ్‌నాథ్‌కు న్యాయమూర్తి హరికుమార్ 10నెలల జైలుశిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

దొంగతనం కేసులో..

మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో నేరం రుజువు కావడంతో వనపర్తికి చెందిన పెద్దబుద్ధి వంశీ అనే వ్యక్తికి 15నెలల 10రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఆయా కేసుల్లో చార్జీషీట్ దాఖలు చేసి, నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన రూరల్ ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, కోర్టు కానిస్టేబుల్ విజయ్‌కుమార్‌లను ఎస్పీ హర్షవర్ధన్ అభినందించారు.

ఆడపిల్లల ప్రాధాన్యతపై అవగాహన

నారాయణపేట రూరల్ : ఆడపిల్లల ప్రాముఖ్యతపై మహిళా శిశు సంక్షేమ శాఖ – మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని కేజీబీవీ స్కూల్‌లో అవగాహన నిర్వహించారు. ఆడపిల్ల భారంగా భావించొద్దని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మాయిల ఎదుగుదలకు ఎన్నో పథకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నాయని వివరించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులు అఖిల, శ్రీశైల, సరోజలకు బహుమతులు అందించారు. ఎస్‌ఓ శ్వేతజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజ, కోఆర్డినేటర్ నర్సింహులు, కౌన్సిలర్ స్వప్న, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కల్లబొల్లి మాటలకు మోసపోవద్దు



మోటార్ సైకిళ్లపై ర్యాలీలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరుతున్న పిల్లి కుటుంబ సభ్యులు

మహబూబ్‌నగర్ రూరల్/జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్)/మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: : కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని.. ఆలోచించి ఓటెయ్యాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం బొక్కలోనిపల్లి, జమిస్తాపూర్, తెలుగుగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా త్వరలో సాగునీటిని అందిస్తామన్నారు. బంగారు భవిష్యత్తు కోసం బీఆర్‌ఎస్‌కు ఓటెయ్యాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులు గోసపడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో అధికారంలోకి రాకముందే సీఎం పదవి కోసం 10 మంది పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో షాషాబ్‌గుట్టకు చెందిన పిల్లి కుటుంబ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. రూరల్‌మండలంలోని లాల్యానాయక్ తండా, కోడూర్, హన్వాడ మండలం తిరుమలగిరితో పాటు జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. అదేవిధంగా మేదరి సంఘం శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతు ప్రకటించింది.

పాలమూరు వరకూ మెట్రో

వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను గుర్తు చేస్తూ 'మూడు పంటలు కావాలా.. మూడు గంటలు కావాలా?' అనేది ప్రజలు బాగా ఆలోచించుకోవాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మంగళవారం రాత్రి స్థానిక 5, 42, 49వ వార్డుల పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేడ్కర్‌నగర్, జగ్జీవన్‌రాంనగర్, సుభాష్‌నగర్, పాల్సాబ్‌గుట్ట తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. షాద్‌నగర్ వరకు వచ్చే మెట్రో లైన్‌ను మహబూబ్‌నగర్ వరకూ పొడిగిస్తామన్నారు. ముఖ్యంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టో అయిన 'కేసీఆర్ భరోసా'ను పూర్తిగా అమలు చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, డీసీసీబీ వైస్‌చైర్మన్ వెంకటయ్యా, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కౌన్సిలర్లు రాంలక్ష్మణ్, పుష్పవతి, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ కె.అనిత, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి కృషి



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి , ఎర్ర శేఖర్ తదితరులు

ధన్వాడ: బడుగు బలహీనవర్గాల అభివృద్ధికోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషిచేసిందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడారు.. ఇంటింటికీ తాగునీరు, గ్రామాలకు బీటీరోడ్లు, ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, రైతుబీమా, బీసీబంధుతో తెలంగాణ ప్రభుత్వం వారి అభివృద్ధికి కృషిచేస్తూ ఆర్థికంగా బలపడేట్లు కృషిచేస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతిఎకరానికి సాగు నీరు అందించడమే తన లక్ష్యమన్నారు. కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మందిపల్లి, మందిపల్లితండా, గోటూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు వాహీద్, జెడ్పీటీసీ విమల, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సునీల్, మండల ఇన్‌చార్జ్ రాజవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, సంపత్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట: జాజాపూర్‌లో బీఆర్‌ఎస్ ప్రచార భేరి మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటా ఓటర్లను కలిశారు. మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, జెడ్పీటీసీ అంజలి తదితరులు ఉన్నారు.

మరోసారి గెలుపు ఖాయం

మరికల్: ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మూడోసారి విజయం సాధించడం ఖాయమని మండల అధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు రామస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బసంత్, బాలకిష్ట, రాములు, రాజేష్, సురేఖ, జగదీష్ పాల్గొన్నారు.



జాజాపూర్‌లో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టిన ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

కోయిల్‌కొండ: ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ శమీం, రాజుకుమార్, బి.శేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటా బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిరాజు, లక్ష్మీనారాయణ, జాయిద్, ఆర్యరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తి, సజనాపూర్ గ్రామాల్లోని కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు భీంరెడి, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈమేరకు.. ఆయన పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి

గండేడ్: ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి ప్రతీమారెడ్డి అభ్యర్థించారు. మంగళవారం పగిడ్యాల్, బల్సూర్‌గొండ, సల్కర్‌పేట్, కొంరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మాధవి, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

గండేడ్/మహమ్మదాబాద్: పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలంటూ ఆయన కుమార్తె మేఘనారెడ్డి మంగళవారం సల్కర్‌పేట్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఊశన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి టీ రామ్మోహన్‌రెడ్డి మంగళవారం చౌదర్‌పల్లి, పెద్ద తాండా, మంగంపేట్, మొకర్లాబాద్ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కమతం రాజేందర్‌రెడ్డి పలువురు నాయకులు పార్టీలో చేరారు. పాల్గొన్నారు.

సంక్షేమమే ఎజెండా

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. టీడీగుట్ట ఖలీల్ చౌక్‌లో మంగళవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఎన్‌పీ వెంకటేశ్, సిరాజ్‌ఖాద్రీ పాల్గొన్నారు.

సుపరిపాలన, సంక్షేమం లభిస్తుందన్న నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరినట్లు టీఎస్‌జేఏసీ నాయకుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ ఐడియాలజీ తెలియని వ్యక్తికి టికెట్ ఇచ్చారు

- ఒక వర్గం వారినే ప్రాధాన్యత ఇవ్వడం సరికాదు
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్



మాట్లాడుతున్న సంజీవ్‌ముదిరాజ్

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీ గురించి తెలియని వ్యక్తికి టికెట్ ఇచ్చారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని తన నివాస గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాదు అనే పరిస్థితుల్లో మేము పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి బలోపేతం చేసినట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడి నియామకంలో కూడా సీనియర్లను కాదని పార్టీలో కొత్తగా వచ్చిన వ్యక్తికి కట్టబెట్టినప్పటికీ పార్టీ నిర్ణయం మేరకు పనిచేసినట్లు తెలిపారు. సామాజిక తెలంగాణ, బీసీలకు న్యాయం చేస్తామన్న నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ల కోసం మేము రూ.50 వేలు కట్టి దరఖాస్తు చేస్తే ఎలాంటి దరఖాస్తు చేయని వ్యక్తికి సర్వేల పేరుతో టికెట్ ఇచ్చినట్లు తెలిపారు ఈ సారి కచ్చితంగా తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో మేమంతా పార్టీ సిద్ధాంతాల కోసం పని చేస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థి సీనియర్లను పట్టించుకోకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. పార్టీ కేడర్‌ను పక్కన పెట్టేట్ కులరాజకీయాలు, ఒక వర్గానికే చెందిన వారినే ముందుకు తెస్తున్నట్లు ఆరోపించారు. ఐదేళ్లు కనపడని వ్యక్తులు ఇప్పుడు వచ్చి పార్టీని టేకోవర్ చేసి పెత్తనం చేస్తామంటే దానిని ఒప్పుకునేది లేదన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తల్లో అయోమయంలో నెలకొందన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో కొత్త రాజకీయాలు తెరపైకి తెస్తున్నారని, ఒక సామాజిక వర్గంవారే ముందుండి నడిపిస్తున్నారని, దీనిని ఒక బీసీ నాయకుడిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. అందరిని కలుపుకుపోయే విధంగా పనిచేయాలని, ఈ పద్ధతి మార్చుకోకపోతే మరో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

పర్ణికారెడ్డిని గెలిపించండి



మరికల్/కోయిల్‌కొండ/నారాయణపేట/దామరగిద్ద: కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డిని గెలిపించాలని మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. హరీష్, రాము, రవి, వీరన్న, రామకృష్ణ, రఘు పాల్గొన్నారు. కొయిలకొండలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్, నాయకులు ప్రచారం నిర్వహించారు. నాయకులు బండియాదవ్‌కుమార్, జగన్, గౌస్, మనోజ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

పర్ణికారెడ్డిని గెలిపించిన తర్వాతే కాళ్లకు చెప్పులు తొడుగుతానంటూ ఖాజీపూర్‌కు చెందిన కార్యకర్త మల్లేశ్ యాదవ్ శపథం చేశారు. మంగళవారం కుంభం శివకుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దామరగిద్దలో శివకుమార్‌రెడ్డి ప్రచారం చేశారు.

విద్యార్థులకు వైద్యశిబిరం

భూత్పూర్: తాటికొండ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్తియా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేయనున్నట్లు వైద్యులు రియాజ్, హజీరా తెలిపారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే మనుగడ

గండేడ్: బీజేపీ మండల అధ్యక్షుడు ప్రభునాయక్ ఆధ్వర్యంలో రుసుంపల్లి, మన్సూర్‌పల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహిచారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ ప్రజలకు మనుగడ ఉంటుందన్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సంతోష్‌నాయక్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ రఘు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

అడ్డాకుల: మండలంలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలయ్యాయి. మూసాపేట మండలం నిజాలాపూర్ గ్రామానికి చెందిన ఎం.ప్రకాష్ తన భార్యతో కలిసి ద్విచక్రవాహనంపై మంత్రాలయం వెళ్తున్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన మరో జంట కూడా బైక్‌పై అక్కడికే పయణమయ్యారు. మార్గమధ్యలో శాఖాపూర్ సమీపంలో వెనుక నుంచి వచ్చిన ఆటో ప్రకాష్ బైకును ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో బైక్ బోల్తాపడటంతో ప్రకాష్ ముఖం, చేతులకు రక్త గాయాలయ్యాయి. ఆయన భార్య స్వల్ప గాయాలతో బయట పడింది. క్షతగాత్రుడికి ఎల్‌అండ్‌టీ అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి జిల్లా కేంద్రానికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆటో తప్పించుకుని వెళ్లిపోయింది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట రూరల్/మదనాపురం: నియోజకవర్గం నుంచి మరోసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాయిణిపేట, ముమ్మళ్లపల్లి, ఉల్లెంకొండ తండా, ఉల్లెంకొండ గ్రామం, నాచారంపేట తండాల్లో ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గడిచిన తొమ్మిదేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అనంతరం చర్లపల్లి, వడ్డెవాటకు చెందిన వివిధ పార్టీల వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ ఆకుల శ్రీను తదితరులు ఉన్నారు.

మదనాపురం మండలంలోని కొన్నూరులో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ మహిళా అధ్యక్షులు జయంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలను మోసం చేశారు



పార్టీలో చేరిన వారితో మిథున్‌రెడ్డి

పాలమూరు/హన్వాడ: మూడోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే జీవితాలను చిన్నాభిన్నం అవుతాయని.. పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీజేపీని ఆదరించాలని అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి అన్నారు. ఎదిర, దివిటిపల్లి, అంబటిపల్లిలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. అప్లికేషన్ ఫీజుల పేరుతో రూ.కోట్లు దండుకోవడం తప్ప నిరుద్యోగులకు చేసిందేమీ లేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని పేదలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఏమో గానీ, ఎన్నికల తర్వాత ఆ పార్టీ నాయకులు ప్రజల పక్షాన ఉంటారనే గ్యారెంటీ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీనివాస్‌రెడ్డి, పాండురంగారెడ్డి, బిచ్చారెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

అదేవిధంగా మిథున్‌రెడ్డి హన్వాడ మండలంలోని తిరుమలగిరి, ఇబ్రహీంబాద్, పులిపోనిపల్లి, నాయనోనిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. జైనల్లీపూర్‌లో దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు.

కర్ణాటకకు రండి పథకాల అమలు చూపిస్తాం



మాట్లాడుతున్న యాద్గిర్ ఎమ్మెల్యే చన్నారెడ్డి, అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల: కర్ణాటకలో గ్యారెంటీ పథకాలు నిక్కచ్చిగా అమలు అవుతున్నాయని, బీఆర్‌ఎస్ నేతలు అబద్ధాలు మాట్లాడుతున్నారని యాద్గిర్ ఎమ్మెల్యే చన్నారెడ్డి పాటిల్ తెలిపారు. మంగళవారం ఆయన జడ్చర్లలో అభ్యర్థి అనిరుధ్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించి, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ ప్రభుత్వంపై ఇక్కడి బీఆర్‌ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నిజ నిర్ధారణ కోసం తమ రాష్ట్రానికి రావాలన్నారు. మాజీ జెడ్పీటీసీ రబ్బానీ, మాజీ ఎంపీపీ నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు



విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న డీఈవో రవీందర్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: నేటి బాలలే రేపటి పౌరులని డీఈఓ రవీందర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఉన్న తక్షశిల హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మనోహర్, ఏజీఎం భాస్కర్‌రెడ్డి, కో ఆర్డినేటర్ మధుసూదన్, డీన్ యాదయ్య, ఐపీఎల్ ఇన్‌చార్జ్‌శంకరన్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు: బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో రంగోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈవో రవీందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ మమత తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: కొమిరెడ్డిపల్లి పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మాక్ పోలింగ్ ఆకట్టుకుంది. మాక్ పోలింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన ఏర్పడిందని హెచ్‌ఎం వనిత తెలిపారు. తుంకినీపూర్ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినట్లు హెచ్‌ఎం లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నాగేంద్రగౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



కొమిరెడ్డిపల్లిలో..



భూత్పూర్‌లో బాలల దినోత్సవం

భూత్పూర్ : మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

హన్వాడ: మండలకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చక్కెర వ్యాధితో జాగ్రత్తగా ఉండాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: వయసు పైబడిన వారు చక్కెర వ్యాధితో జాగ్రత్తగా ఉండాలని ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈమేరకు డయాబెటీస్ డేను పురస్కరించుకుని కళాశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. శివప్రసాద్, వెంకటరమణ మూర్తి, నసీంబాను, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.